

ఇంటర్ టాపర్‌కు మంత్రి సుభాష్ అభినందన


నగదు అందజేస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి-కాజులూరు

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్ల ప్రథమ స్థానంలో నిలిచిన చల్లా వెంకటేష్‌ను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. అంతేకాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి 982/1000 మార్కులు సంపాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వెంకటేష్‌కు రూ.10 వేల ఆర్థిక సాయంతో పాటు ఖరీదైన వాచ్ బహుమతిగా అందజేశారు.

అటకెక్కిన మత్స్యకార భరోసా

- నేటి నుంచి సముద్రంలో వేట నిషేధం
- రెండు నెలల పాటు అమలు
- రూ.20 వేల హామీ ఇచ్చిన సిఎం బాబు
- భృతి కోసం గంగపుత్రుల ఎదురుచూపు


ఉప్పాడ తీరంలో మత్స్యకారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వేట నిషేధ సమయంలో మత్స్యకార భరోసా కింద అందించే రూ.10 వేల సాయాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.20 వేలకు పెంచి అందజేస్తామని చంద్రబాబు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. దీంతో అన్ని వర్గాలతో పాటు తీర ప్రాంత వాసులు సైతం నమ్మి కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారు. తీరా అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా సాయం మాట పక్కన పెట్టేశారు. కనీసం దానిపై స్పష్టమైన ప్రకటన కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడిస్తారని అధికారులను అడుగుతుంటే సమాధానం చెప్పలేక దాటవేస్తున్నారు. పాలకులైనా బదులిస్తారని ఆశిస్తే వారి నుంచి కూడా స్పందన కనిపించడం లేదు. దీంతో మత్స్యకార భరోసా పథకం అటకెక్కిందా అనే అనుమానాలు మత్స్యకారుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో గతేడాది ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 33,704 మంది లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు. వారికి రూ.20 వేలు చొప్పున రావాల్సిన రూ.67.407 కోట్లు ఎప్పుడిస్తారనే దానిపై ఆశలను వదులుకున్నారు.

15 నుంచి వేట నిషేధం

చేపలు గుడ్లు పెట్టే దశలో మర, మోటారు బోట్లతో వేటాడితే మత్స్య సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీంతో ఏటా దేశవ్యాప్తంగా వేట నిషేధాన్ని అమలు చేస్తున్నారు. ఈ ఏడాది ఈ నెల 15 నుంచి జూన్ 14 వరకు 60 రోజుల పాటు సముద్రంలో చేపల వేటకు ప్రభుత్వం విరామం ప్రకటించింది. తెప్పలకు మినహాయింపు ఇచ్చారు. దీంతో మర బోట్లన్నీ పలు తీరాల్లో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. నిషేధ సమయంలో మత్స్యకారులు రెండు నెలల పాటు ఉపాధి కోల్పోనున్నారు. కాకినాడ జిల్లాలో తొండంగి, యు.కొత్తపల్లి, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, తాళ్లరేవు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన, అల్లవరం, సఖినేటిపల్లి తదితర 13 మండలాల్లో 144 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం రెండు జిల్లాల్లోనూ విస్తరించి ఉంది. చేపల వేట ద్వారా సుమారు 66 వేల కుటుంబాలు ఉపాధిని పొందుతున్నాయని అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి. సుమారు 600 మేకనైజ్డ్, 3 వేల పైబడి మోటరైజ్డ్ బోట్లుపై మత్స్యకారులు చేపలవేటను సాగిస్తున్నారు.

పరిహారం ఎప్పుడిస్తారు.?

వేట నిషేధ సమయంలోనే మత్స్యకారులకు మత్స్యకార భరోసా పథకం కింద పరిహారం అందించాల్సి ఉంది. కానీ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భృతి ఎప్పుడు ఇస్తారనేది స్పష్టత లేకుండా పోతోంది. గతంలో చంద్రబాబు పాలనలో వేట నిషేధ పరిహారం రూ.4 వేలు ఉండేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రూ.10 వేలకు పెంచి నిషేధ సమయంలోనే అందజేసేవారు. అయితే కొందరికే ఈ పథకం కింద పరిహారం అందే పరిస్థితి ఏర్పడింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మత్స్యకారుల ఓట్ల కోసం వలవేసిన కూటమి పెద్దలు వేట నిషేధ సమయంలో ఇచ్చే పరిహారాన్ని రెట్టింపు చేస్తామంటూ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని వెంటనే పెంచి అందజేస్తామని చెప్పుకొచ్చారు. కానీ ఆచరణలో మాత్రం గత పరిహారం నేటికీ అందలేదు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఈ ఏడాది వేట నిషేధం అమలు కానున్న నేపథ్యంలో పరిహారం ఎప్పుడు ఇస్తారు అనేది మత్స్యకారులకు అర్థం కావడం లేదు. గత పరిహారంతో పాటు ఈ ఏడాది పరిహారం కూడా తక్షణమే నిషేధ సమయంలోనే చెల్లించాలని ఈ సందర్భంగా గంగపుత్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పస్తులు ఉండాల్సిందేనా..?



వేట లేని సమయంలో అంతా ఉపాధి లేక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నాం. ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలి. ప్రస్తుతం అందిస్తున్న నష్టపరిహారం భృతి కొద్ది మందికే ఇస్తున్నారు. మిగిలిన మత్స్యకారులంతా ఉపాధి లేక విలవిలాడుతున్నాం. కావున ప్రభుత్వం పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలి.

- పరమళ్ల అప్పలరాజు, ఉప్పాడ, యు.కొత్తపల్లి మండలం

మొత్తం పరిహారం ఇవ్వాలి



2 నెలల పాటు ఎటువంటి ఉపాధి లభించని పరిస్థితి ఉంటుంది. అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తుంది. కావునా వేట నిషేధ సమయంలోనే ఇస్తున్న భృతిని మత్స్యకారులందరికీ వెంటనే అందివ్వాలి. గతేడాది పరిహారం కూడా తక్షణమే విడుదల చేయాలి.

- తిక్కాడ చిన్న, మత్స్యకారుడు, అమీనా బాద్, యు.కొత్తపల్లి మండలం

ఫుడ్ పాయిజన్‌తో 35 మందికి అస్వస్థత

అవంతి సిబ్బందికి గోప్యంగా వైద్యం


బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండలంలోని అవంతి ఫ్రోజన్ ఫుడ్స్ ఫ్యాక్టరీలో ఆహారం కలుషితమై 35 మంది అస్వస్థతకు గురయ్యారు. ఫ్యాక్టరీ యాజమాన్యం సమీపంలోని ఏలేశ్వరం ఆసుపత్రికి కాక జగ్గంపేటలోని శ్రీరామచంద్ర హాస్పిటల్‌కు తరలించి గోప్యంగా వైద్యం చేయిస్తున్నారు. ఫ్యాక్టరీ ప్రొడక్షన్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న 30 మందితో పాటు ఐదుగురు క్యాంటీన్ సిబ్బంది గత శుక్రవారం రాత్రి విరోచనాలు, వాంతులతో అనారోగ్యం పాలయ్యారు. ఆ నోటా ఈ నోట పెద్ద ఎత్తున కార్మికులు అస్వస్థత పాలయ్యారని తెలుసుకున్న విలేకరులు వివరాల కోసం సోమవారం ఫ్యాక్టరీ వద్దకు వెళ్ళగా లోపలికి అనుమతించలేదు. ఈ నేపథ్యంలోనే జగ్గంపేటలో కార్మికులు చికిత్స పొందుతున్న ఆసుపత్రిలోనికి సైతం విలేకరులను అనుమతించ లేదు. ఈ విషయాన్ని విలేకరులు జిల్లా వైద్యాధికారులకు తెలపడంతో డిఎంహెచ్ఒ నరసింహ నాయక్, జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారి జి.శ్రీనివాసరావు జగ్గంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కార్మికులు శుక్రవారం ఉదయం చట్నీతో ఇడ్లీ, మధ్యాహ్నం గుత్తి వంకాయ కూర, రాత్రి దోసకాయ కూరతో భోజనం చేశారన్నారు. శుక్రవారం రాత్రి అస్వస్థత గురికావడంతో ఆస్పత్రిలో చేరగా చికిత్స పొంది కొంతమంది ఇంటికి వెళ్లి పోగా ఇంకా 12 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఫ్యాక్టరీ, కిచెన్ లైసెన్సులు పొంది ఉన్నందున శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పంపి పరీక్షలు నిర్వహించి తగు చర్యలు చేపడతామని తెలిపారు. ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కూటమి నాయకులు బస ప్రసాద్, మైరాల కనకారావు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలి


అమరులైన సిబ్బందికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తత అవగాహన కల్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20వరకు అగ్ని సురక్షిత భారతదేశానికి ఐకమత్యం ఇవ్వండి అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం కాకినాడ రామారావు పేటలో ఉన్న జిల్లా అగ్నిమాపక కేంద్ర కార్యాలయం ప్రాంగణంలో అగ్నిమాపక వారోత్సవాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద సమయాలలో ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలందరూ అవగాహన కల్పించుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణ ప్రజలందరి బాధ్యత అని ఆయన తెలిపారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, గ్యాస్ లీకేజీ అవ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం, విద్యుత్ వైరింగ్‌ను భద్రంగా నిర్వహించడం, భవన నిర్మాణంలో ఫైర్ సేఫ్టీ పాటించడం, గృహాలలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవగాహనతో ప్రజలు ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహయ అగ్నిమాపక అధికారులు వి.సుబ్బారావు, బి.ఏసుబాబు, సూపరింటెంట్ వినాయక, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సాయం చేస్తున్న బ్రాహ్మణ సంఘం సభ్యులు

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - పెద్దాపురం

రామారావు పేటలోని చాకర్ల విక్టర్ ఇమ్మానుయేల్ తాటాకిల్లు సోమవారం అగ్నికి ఆహుతి అయింది. ఒకేసారి ఇంటిలో మంటలు విస్తరించడంతో ఇమ్మానుయేల్ బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక అధికారి శ్రీహరి జగన్నాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బాధితులు మాట్లాడుతూ తమ కుమార్తె వివాహం కోసం తెచ్చి ఇంటిలో దాచుకున్న రూ.4 లక్షలు ఈ ప్రమాదంలో కాలి బూడిద య్యిందన్నారు. కంప్యూటర్ ల్యాప్టాప్‌తో సహా సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు అగ్నికి ఆహుత య్యాయన్నారు. దుస్తులు, వంట సామగ్రి సహా సమస్తం కాలిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నెల రోజులకు సరిపడే ఆహార పదార్థాల కొనుగోలుకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పానంగి చలపతి రావు, అనివిళ్ల శాస్త్రి, వేదుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఆర్‌డిఒ కె.శ్రీరమణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు.

కార్టూ'నిజం'



హక్కుల పోరాట యోధుడు అంబేద్కర్

అంబేద్కర్ నిష్కళంక పోరాట యోధుడని పలువురు కొనియాడారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం


కాకినాడలో అంబేద్కర్‌కు నివాళు లర్పిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ ఉత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించి స్ఫూర్తిగా నిలిచిన గొప్ప మహోన్నతుడు అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కొనియాడారు. ఇంద్రపాలెం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పి.రాజశేఖరం, ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు, ఎఎస్‌పి మానిష్ పాటిల్ దేవరాజ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ఉద్యమ సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జెడి జి.శ్రీనివాసరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి జె.సత్యవతి, కొల్లాబత్తుల అప్పారావు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో.. సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి.బేబీ రాణి, జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.ఈశ్వరి, సిహెచ్.పద్మ ఇంద్రపాలెం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాకినాడ జిజిహెచ్‌లో సురేంద్రబాబు, శేష బాబ్జి, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, ఆఫీస్ కార్యదర్శి టి.రాణి, మెస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వైశంకర్, కృష్ణ, వీరబాబు, శ్రీను, వైభద్రరావు, దుర్గ, సురేష్ పాల్గొన్నారు.

యూటిఎఫ్ ఆధ్వర్యాన.. కలెక్టరేట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు ఐ.ప్రసాదరావు, జోగా అప్పారావు పూలమాల వేసి నివాళులర్పించారు. సూరిబాబు, గోవిందరాజులు, నగేష్, సిహెచ్‌వి.రమణ పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో కచేరిపేట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెఎస్.శ్రీనివాస్, బి.సురేష్ కుమార్, కె.సింహాచలం, గుడ్ల సత్యానందం, కె.పద్మనాభం, కాశి బాలయ్య, రాపాక రాధాకృష్ణ, మెల్లిమి డేవిడ్, పులపకూరి సురేష్, జి.బేబీరాణి, డి.శేషబాబ్జి, టి.రాజా, యు.సత్యనారాయణ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

కాజులూరు అంబేద్కర్ కులతత్వం, అంటరానితనాన్ని పారదోలి సమానత్వం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయుడని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాజులూరు, కుయ్యేరులో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సుభాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆల కృష్ణారావు, అన్యం శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ వాకలపూడిలో సిఐటియు కాకినాడ రూరల్ కన్వీనర్ టి.రాజా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళురింపచారు. సిఐటియు నాయకులు ఎ.కృష్ణాజీ, డి.ఆదర్శ కార్తీక్, సింహాద్రి, త్రిమూర్తులు, రాజు, సాయి, గోవిందు పాల్గొన్నారు.

గొల్లప్రోలు అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శివకోటి నాగేశ్వరరావు, జిల్లా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎస్‌సి పేటలో దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ జెండాను ఆవిష్కరించారు. జనసేన నేత కడారి తమ్మయ్య నాయుడు, గంద్రేటి శ్రీరామచంద్రమూర్తి, ఫాదర్ జేమ్స్ భాను, దళిత నాయకులు మడికి జోయల్ రాజు, కట్టు ప్రశాంత్ కుమార్ ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు టిడిపి పట్టణ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు, ఇరుగుల పెద్ద ఏసు, లింగం రాజు, వర్ధన్ వీర్రాజు, దొమ్మేటి మనోహర్, ఈరుగుల రమేష్, బచ్చుల సౌరి, తాతపూడి సాల్మన్ రాజు, నేకూరి ప్రసాద్ పాల్గొన్నారు

యు.కొత్తపల్లి మండలంలో అమీనాబాద్‌లో జనసేన నాయకులు రావు అక్షయ్, సర్పంచ్ నక్క మణికంఠ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సానా నాగు పూలమాలవేసి నివాళు లర్పించారు. పలు గ్రామాలలో నియోజకవర్గ జనసేన నాయకుడు సురక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

రౌతులపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ శివరామకృష్ణయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్ యూత్ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కిర్లంపూడిలో అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి, వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం, వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

శంఖవరం అన్నవరం రైల్వే స్టేషన్ రోడ్‌లో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

కరప అంబేద్కర్ విగ్రహాలకు యువజన సేవా సంఘం, బేడ బుడగ జంగాల సంఘం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, టిడిపి ఎంఎల్సిఇ పి.రాజశేఖర్, జనసేన నాయకులు పంతం సందీప్, టిడిపి నాయకులు కటకంశెట్టి బాబీ, పెంకే శ్రీనివాస్ బాబా, సర్పంచ్ నీలిమా రాజేష్, గొడ్డటిపాలెం సర్పంచ్ గోన అనూష అంజి, సాదే ఆశాజ్యోతి, మెర్ల వీరయ్య చౌదరి, చుండ్రు వెంకన్నారాయ్, పుణ్యమంతుల గంగ సూర్యనారాయణ, బొండా సూర్యారావు, భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, ముద్రగడ రమేష్, నున్న గణేష్ నాయుడు, మెండు గోవింద్, జల్ల శివకుమార్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సమానత్వ సాధనకై ఐద్వా చేపట్టిన జిల్లా జాతా కరప మండలంలో కొనసాగింది ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణి, జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి మాట్లాడారు. మహిళా సమానత్వం కోసం సమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జి.భూలక్ష్మి, ఐ.దుర్గ, వి.గంగాభవాని, ఎస్.కళావతి, నక్షత్ర, కె.వరలక్ష్మి, జి.భూలక్ష్మి, బి.గంగాభవాని, దుర్గాదేవి, ఆర్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

తాళ్లరేవు దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నీడి వెంకటరమణ, కార్యదర్శి కుసుమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా సమాఖ్యలో ఎపిఎం విష్ణుమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జెడ్‌పిటిసి సాగర్, ప్రజాసంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, మోర్త రాజశేఖర్, భీమారావు, కమిడి ఈశ్వరీబాయి, కుసుమ శ్రీనివాస్, జక్కల ప్రసాద్ బాబు, కాశి లక్ష్మణస్వామి, రెడ్డి బాబు, గిరిబాబు, వెంటపల్లి నూకరాజు, పెయ్యల మంగేష్, దడాల బుజ్జిబాబు, పోతుల రత్నకుమారి, వల్లు రాజబాబు, విప్పర్తి శ్రీనివాస్, వెంటపల్లి ఉమామహేశ్వరి, కన్నీడి మంగామణి, రత్నకుమారి రేవు, ఎలిపే నాగేశ్వరరావు, చిట్టూరి చలపతి, దున్నా సుబ్రహ్మణ్యం, పట్టా ఆదినారాయణ వర్మ, పాల్గొన్నారు.


ఏలేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పలువురు కూటమి నాయకులు, ప్రజా సంఘాలు నాయకులు కార్యకర్తలు పూలమాలయ నివాళులర్పించారు. జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో భారీ మోటర్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు.

పెద్దాపురం మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, తూతిక రాజు, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, ఆర్‌డిఒ కె.శ్రీరమణి, మున్సిపల్ కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు నీలపాల సూరిబాబు, మండల కార్యదర్శి క్రాంతికుమార్, సిరపరపు శ్రీనివాస్, దారపురెడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, సిరపరపు మరిడియ్య, కష్ణ, అప్పన్న, ఆర్ వీర్రాజు, ఎం రాంబాబు, గ రగపాటి పెంటయ్య బంగారురాజు, నరసింహమూర్తి, తైనాలశ్రీను, అరుణ్, అమత, నమ్రత పాల్గొన్నారు. ముస్లిముల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ముక్తర్ అలీ, ఆశిక్ ఆలీ, షేక్ గౌస్, ఎంఎల్ ఆలీ, ఆలీ రిజ్వాన్, షబ్బీర్ రఫీ, సుభాని పాల్గొన్నారు.

ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ గుడాల విజయలక్ష్మి అధ్యక్షతన వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ల కాంతి సుధాకర్, జెడ్‌పిటిసి బెహరా రాజరాజేశ్వరి, గుడాల వెంకటరత్నం, రామిశెట్టి నాని, జల్లిగంపల ప్రభాకర్‌రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు కీర్తి మణికంఠ, హరి సత్య పాల్గొన్నారు. ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

గండేపల్లి మురారిలో సర్పంచ్ కుక్కల ఆనంద్, ఉప సర్పంచ్ జాస్తి వసంత్ నివాళులు అర్పించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఎన్‌టి.రాజపురంలో జెడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు, మాజీ సొసైటీ అధ్యక్షులు పరిమిబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో భారీ అన్నదానం నిర్వహించారు. జాతీయ రహదారిని అనుకుని ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పోతుల మోహన్ రావు మాజీ ఎంపీ తోట నరసింహ తనయుడు తోట రాంజీ, ఎంపిపి చలగళ్ల దొరబాబు, మద్దిపట్ల రామకృష్ణ, రుత్తల లలిత, సుంకవల్లి రమేష్ నివాళులర్పించారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మురారి గ్రామంలో జాతీయ రహదారి పక్క ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మురారి గ్రామ సర్పంచ్ కుక్కల ఆనంద్, ఉప సర్పంచ్ జాస్తి వసంత్, టిడిపి మండల అధ్యక్షుడు పోతుల మోహన్ రావు, కందుల చిట్టిబాబు సుంకవల్లి రాజు, ఎస్‌విఎస్.అప్పలరాజు, మారేటి భద్రం, గురజాల వెంకన్న దొర, గద్దె అబ్బన్న పాల్గొన్నారు.

పిఠాపురం స్థానిక నండూరి ప్రసాద రావు భవన్ వద్ద సిపిఎం జిల్లా నాయకులు డి.శేషబాబ్జి, మండల కన్వీనర్ కుంచే చిన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అగ్రహారంలో నవోదయ పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు ఎన్.కృష్ణ, కరణం విశ్వనాథం నివాళులర్పించారు. కుమారపురం, మల్లం, విరవాడ నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కె.సింహచలం, మాజీ ఎంఎల్ఎ వర్మ, మాజీ ఎంపీ వంగా గీత పాల్గొన్నారు.


కాకినాడలో నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు


కాకినాడలో నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు


పెద్దాపురంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప


పిఠాపురంలో అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

అగ్ని ప్రమాదాలను నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు 'అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి' అనే ఇతివృత్తంతో అగ్నిమాపక సేవల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారోత్సవాలకు సంబంధించిన కరపత్రికను సోమవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయాలలో ప్రజల ప్రాణాలను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలందరూ అవగాహన పెంపొందించుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ ప్రజలందరి బాధ్యతని కలెక్టర్ తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు పౌరుల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజులపాటు జిల్లావ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాలలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు డెమో ప్రదర్శనలు నిర్వహించడం.. విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్యాస్ లీకేజీలు అవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, విద్యుత్ వైరింగ్ ను భద్రంగా నిర్వహించడం, భవన నిర్మాణంలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించడం వంటివి చేపట్టడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక అధికారులకు 101 ద్వారా ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అంతకుముందు దేశవ్యాప్తంగా వివిధ విపత్తులు, అగ్ని ప్రమాదాలను నివారించే సమయంలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక శాఖ అధికారులను స్మరించుకుంటూ అమలాపురం అగ్నిమాపక కేంద్రంలో స్టేషన్ అగ్నిమాపక అధికారి కెవి.మురళి కొండబాబు ఆధ్వర్యంలో .జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక అధికారి ఎన్ పార్థసారథి ముఖ్యఅతిథిగా స్మృతి పెరేడ్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్ పార్థసారథి, అమలాపురం స్టేషన్ అగ్నిమాపక అధికారి కెవి మురళి కొండబాబు, కొత్తపేట స్టేషన్ అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్, అమలాపురం ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రముల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించి అగ్ని ప్రమాదలు జరకుండా నివారించవచ్చునని సీనియర్ అడ్వకేట్ వడ్డీ నాగేశ్వరావు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఉప అగ్ని మాపక కేంద్రం నందు ఇన్‌ఛార్జ్ అగ్ని మాపక అధికారి కెవి.మురళి కొండబాబు ఆధ్వర్యంలో సోమవారం అగ్ని మాపక వారోత్సవాలు జరిగాయి. ఈ వారోత్సవాలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న నాగేశ్వరరావు తొలుత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 1944లో బొంబాయి నౌకాశ్రయంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో అసువులు భాసిన అమర వీరుల అగ్నిమాపక సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ అగ్నిమాపక వారోత్సవాలు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అగ్ని మాపక అధికారి కొండబాబు మాట్లాడుతూ అగ్ని సురక్షిత భారత దేశానికీ ఐక్య మవ్వండి అను నినాదంతో అగ్ని ప్రమాదలు జరకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంపిల యూనియన్ అధ్యక్షుడు కుంచనపల్లి సత్యనారాయణ రాజు, సత్తి నూకరాజు మరియు అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్ విడుదల చేస్తున్న కలెక్టర్,ఉన్నతాధికారులు

నేరాలు ఘోరాలు

చెట్టును ఢీకొన్న లారీ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని జగన్నాథగిరి శివారులో ఇసుక లారీ చెట్టును ఢీకొనడంతో డ్రైవర్ కం ఓనర్ రావుల శ్రీనివాసరావు (52) మృతి చెందారు. గొల్లపాలెం పోలీసుల కథనం ప్రకారం కోటిపల్లి నుండి కాకినాడ ఇసుక తరలిస్తుండగా జగన్నాథగిరి శివారులో ఉదయం 4:30 గంటల సమయంలో చెట్టును లారీ బలంగా ఢీకొంది. కరప మండలం నడకుదురుకు చెందిన శ్రీనివాసరావు సంఘటనా స్థలంలో మృతి చెందగా రామచంద్రపురం మండలం వేగాయమ్మ పేటకు చెందిన క్లీనర్ పల్లి శ్రీనివాస్ గాయపడ్డారు. ఆయనను కాకినాడ స్టార్ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాసరావుకు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి విష్ణువు పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు.

బైకులు ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మూలపేటలో రెండు బైకులు ఢీకొనడంతో యువకుడు మృతి చెందినట్లు కొత్తపల్లి పోలీసులు సోమవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా రావికమతం మండలానికి చెందిన పెద్ది దుర్గాప్రసాద్ (25) మూలపేటలోని సంధ్య ఆక్వా కంపెనీలో పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి బైకుపై వెళుతుండగా వై.జంక్షన్ వద్ద ఎదురుగా వస్తున్న మరో బైకు ఢీకొనడంతో దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని నీలాద్రిరావుపేట గ్రామ శివారు పోలవరం కాలువ గట్టు సమీపంలో పేకాట శిబిరంపై ఎస్ఐ శివ నాగు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని రూ.10,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.



పుదుచ్చేరి సిఎంతో జిఎన్ నాయుడు, సత్యేంద్ర ప్రసాద్

సిఎంను కలిసిన రీజెన్సీ నాయుడు

ప్రజాశక్తి - యానాం

తమిళ నూతన సంవత్సరం సందర్భంగా రీజెన్సీ గ్రూపు ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ సత్యేంద్రప్రసాద్ సోమవారం పుదుచ్చేరిలో ముఖ్యమంత్రి ఎన్.రంగసామిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రీజెన్సీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారికి సిఎం భరోసానిచ్చారు.



నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఐ మునిస్వామి

యానాంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి- యానాం

అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను యానాంలోని ఆయా గ్రామాలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. యానాం అంబేద్కర్ సర్కిల్, అంబేద్కర్ విజ్ఞాన భవనంలో అంబేద్కర్ విగ్రహానికి యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తదితర అధికారులు, నాయకులు, ఆయా యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పరంపేటలో పొనుగుమట్ల విష్ణుమూర్తిని ఘనంగా సత్కరించారు. వికాస్ నగర్, రమాబాయి నగర్, దరియాలతిప్ప, ఆది ఆంధ్రపేట, కనకాల పేట, భీమ్ నగర్, అంబేద్కర్ నగర్‌లో జయుంతి వేడుకలను నిర్వహించారు. యానాం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



మంచినీటి పథకం ప్రారంభిస్తున్న చిన్న రాజప్ప, బాబు లు

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం పులిమేరులో జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు, పైపులైను, ఇంటింటి కుళాయి పథ కాలను ఎంఎల్ఎ చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల బాబుతో కలి సి ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తుమ్మల సురేఖ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు. మెట్ట గ్రామాల్లో సైతం తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులతో సమీక్షించి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నాని, మాగాపు చిన్న, వంగలపూడి దుర్గాజీ, దొడ్డిపట్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీకి పలువురి అభినందనలు

కొత్తపేట తాలూకా యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి - కొత్తపేట

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట తాలూకా యూనిట్‌కు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా ఎవి.సుబ్బారావు, అధ్యక్షులుగా కె.రాజేంద్రప్రసాద్, కార్యదర్శిగా వై.సత్తిరాజు, ట్రెజరర్ బ్రహ్మానందం, విస్తృతస్థాయి బాడీ ఎంపిక అయ్యింది. 160 మంది సభ్యులు హాజరైన జనరల్ బాడీ నుంచి ఒకే ఒక్క ప్యానల్ రావడంతో ఎన్నికల అధికారి పరిశీలకులు ఏకగ్రీవ ఎన్నికలు జరిగినట్టుగా ప్రకటించారు. ప్యానల్ నందలి సభ్యులను ఆహ్వానించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా కొత్తపేట తాలూకా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ యూనిట్ జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు వై.సత్తిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశంలో ముందుగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. జనరల్ బాడీ సమావేశంలో యూనిట్ కార్యదర్శి ఎవి.సుబ్బారావు, కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను సభ ముందుంచారు. దాదాపు రూ.మూడున్నర లక్షల నిలవతో నివేదికన సభ్యుల హర్షధ్వారాల మధ్య సమర్పించారు. అనంతరం అధ్యక్షులు వై.సత్తిరాజు యూనిట్ ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు పూర్తయినందున నూతన బాడీని ఎన్నుకోవాల్సి ఉన్నందున నేడు ఎన్నికలు జరుపుతామని ఇంతవరకు తనకు యూనిట్ ఎగ్జిక్యూటివ్‌కు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కార్యాలయం నుండి ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సాయి వరప్రసాద్, జయంతి సోమేశ్వర శర్మ ఎన్నికల అధికారిగా వచ్చిన కెకెవి.నాయుడులను ఎన్నికలు నిర్వహించవలసిందిగా ఆయన కోరారు. ఎన్నికైన వారందరికీ జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంత్రిప్రగడ అప్పారావు, అంబాజీపేట యూనిట్ కార్యదర్శి అల్లు వీర వెంకట సత్యనారాయణ , ట్రెజరర్ రాజారావు జిల్లా బ్రాంచ్ తరపున పాల్గొన్నారు.



గోగన్నమఠం అగ్ని ప్రమాదంలో దగ్ధమైన తాటాకిళ్ల వద్ద బాధితురాలు

గోగన్నమఠంలో తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి -మామిడికుదురు

గోగన్నమఠం నల్లివారిమెరక అరుంధతి పేటలో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తాటాకిళ్లు దగ్ధమైయ్యాయి. ఈ సంఘటనలో ఉప్పాటి సుభద్ర, చంద్రపు సత్యవతి కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. రాజోలు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.2.5 లక్షల ఆస్తి నష్టం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రమాద సంఘటన స్థలాన్ని సర్పంచ్ అల్లు విజయలక్ష్మి, సురేష్ బాబు, నికులు బాధితులను పరామర్శించి వారికి భరోసా కల్పించారు



పురస్కారం అందుకున్న నగరానికి చెందిన మంగం సత్యనారాయణ

నగరం కళాకారునికి మహానంది పురస్కారం

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరం గ్రామానికి చెందిన బుర్రకథ ప్రధాన కథకుడు మంగం సత్యనారాయణను విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో ఎఎన్ఎస్ 24టివి ఆదివారం మహానంది పురస్కారంతో సత్కరించారు ఉగాది పురస్కారంలో భాగంగా మహానందిపురస్కారంతో పాటు ప్రశంసాపత్రం అందించి శాలువాకప్పి సత్కరించారని సోమవారం ఆయన తెలిపారు. సినీ దర్శకుడు అనుమాండ్ల నాగరాజు, టివి అశోక్ కుమార్, రచయిత్రి డాక్టర్ వనపర్తి పద్మావతి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నామన్నారు.

సారా నిర్మూలనపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - అమలాపురం

కామనగరువు గ్రామంలో నవోదయం-2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలనపై అవగాహనా సదస్సు సోమవారం నిర్వహించారు. అమలాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఐదు మండలలో ఈ ఏడాది జనవరి 1 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు 39 మంది అనధికార మద్యం షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని సిఐ సత్యనారాయణ తెలిపారు. సదరు కేసులలో సుంకం చెల్లించిన కేసులు (డిపిఎల్) 36, సుంకం చెల్లించని మద్యం (ఎన్ డిపిఎల్) కేసులు 2 నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. సీజ్ చేసిన సుంకం చెల్లించిన మద్యం 31.41 లీటర్లు సుంకం చెల్లించని మద్యం 20.742లీటర్లని తెలిపారు. వివిధ కేసులలో పాత నిందితులైన 122 మందిని ఇప్పటివరకు సంబంధిత మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్స్ వద్ద బైండ్ ఓవర్ చేశామన్నారు.

పాత్రికేయునికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండలంలో గోదావరి పాత్రికేయునిగా పనిచేస్తు అనారోగ్యం పాలైన జగడం శ్రీనివాస్‌ను ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సోమవారం పరామర్శించారు.గత వారం రోజుల క్రితం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్‌ను ఆయన స్వగృహంలో ఎంఎల్ఎ సుబ్బరాజు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు, నడింపల్లి సుబ్బరాజు, దాట్ల పవన్, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వర రావు తదితరులున్నారు.

ఆదిత్యలో ఘనంగా క్వాంటం దినోత్సవం

▸ ఉత్తమ ప్రాజెక్టులు రూపొందించి విద్యార్థులకు బహుమతు ప్రదానం

ప్రజాశక్తి-కాకినాడ

ఆదిత్య డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ క్వాంటం దినోత్సవం నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. యుఎస్ సెనేట్ క్వాంటం టెక్నాలజీల వారసత్వాన్ని గుర్తిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ప్రపంచ క్వాంటం దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిఫీ టెక్నాలజీ సిఇఓ కృష్ణారెడ్డి విద్యార్థుల రూపొందించిన సైన్స్ ప్రాజెక్టను సందర్శించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వాంటమ్ సాంకేతికత, క్వాంటమ్ భౌతికశాస్త్ర సూత్రాలపై ఆధారపడి ఉంటుందన్నారు. ఇది సూపర్‌పోజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి విశిష్ట లక్షణాలను ఉపయోగిస్తుందని, క్వాంటమ్ కంప్యూటింగ్ వల్ల వేగవంతమైన గణనలు సాధ్యమవుతాయిని తెలిపారు. కావున విద్యార్థులు అధునాతన టెక్నాలజీని నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ క్వాంటమ్ కమ్యూనికేషన్ సురక్షిత సమాచార మార్పిడికి ఉపయోగపడుతూనే డేటా హ్యాకింగ్‌కు రక్షణగా పని చేస్తుందని అన్నారు. ఔషధ పరిశోధనలో కొత్త మార్గాలను తెరుస్తూ, వాతావరణ, భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని తెలిపారు. భవిష్యత్తు సాంకేతికతలో క్వాంటమ్ టెక్నాలజీ కీలకపాత్ర పోషించనుందని తెలిపారు. అనంతరం ఇటీవల నిర్వహించిన సైల్యాండ్ సైన్స్ ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ బందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి విఎస్ఎన్.కుమార్ పాల్గొన్నారు.

బాలుర హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక బాలాజీ చెరువు సెంటర్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సాంఘిక సంక్షేమ, ఎపిఇడబ్ల్యుఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహంలో రూ.29.75 లక్షల నిధులతో చేపట్టిన ఆధునికీకరణ పనులను, రూ.95 లక్షల నిధులతో నిర్మించిన కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి జెడి జి.శ్రీనివాసరావు, ఇఇ ఆర్.జయరావు, డిఇ కె.వెంకటరాజు పాల్గొన్నారు.



హాస్టల్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి



మాట్లాడుతున్న చిత్ర కథానాయకుడు ప్రదీప్ మాచిరాజు

'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సందడి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలోని శ్రీతిరుమల థియేటర్లో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్ర యూనిట్ సభ్యులు సోమవారం సందడి చేశారు. ఉదయం ప్రదర్శనకు చిత్ర నటీనటులు కథానాయకుడు ప్రదీప్ మాచి రాజు, కథానాయకి దీపిక పిల్లిల తో పాటు దర్శకులు నితిన్, భరత్, చిత్ర పంపిణీ దారులు, థియేటర్ యాజ మాన్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల థియేటర్ లో మధ్యలో కొంతసేపు చిత్ర యూనిట్ సినిమా ప్రదర్శనను తిలకించింది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు ప్రదీప్ మాట్లాడుతూ చిత్రం పూర్తి స్థాయిలో వినోదాత్మకంగా ఉంటుందని అందువల్ల ఇటు వంటి చిత్రాన్ని ప్రోత్సహించి పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని ప్రేక్షకులను కోరారు. ఈ కార్యక్రమంలో థియేటర్ యాజమాన్యం గుప్తా, మేనేజర్ శంకర్, ప్రతినిధి వెంకట్, తిరుమల సిబ్బంది పాల్గొన్నారు.

మరిడమ్మ ఆలయం వద్ద చలివేంద్రం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద సోమవారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని రోజూ ఈ మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఐవి.ప్రసాద్ శర్మ, వేద పండితులు ఎన్వి.అవధాని, శంకర్, ఆసాదులు రాయి నాని, రామచంద్ర ప్రసాద్, సిబ్బంది ఎస్.రమణ, వరహాలు, శివ తదితరులు సేవలందించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

అగ్ని సురక్షిత భారతదేశానికి అందరూ ఐక్యం కావాలని అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఒ ఎం.శ్రీహరి జగన్నాథ్ పిలుపు ఇచ్చారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రదర్శన కొత్తపేట గుర్రాల సెంటర్, దర్గా సెంటర్, మున్సిపల్ సెంటర్ మీదుగా సామర్లకోట రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణ, ప్రసాద్, రామకృష్ణ దొర, గీతా ప్రసాద్, వీరబాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.